# పనికిరాని అబద్ధం

— శ్రీరంగం శ్రీనివాసరావు

"నిజం చెప్పడం కూడా ఒక కళ అనే చెప్పాలి. వెయ్యి చిన్న చిన్న నిజాలు ఎందుకూ పనికి రానివి చెప్పి మధ్య మధ్య ఒక విలువైన అబద్ధంచెపితే అదికూడా చక్కటి నిజంగానే చెలామణీ అవుతుంది. అసలులోకంలో అబద్ధం చెప్పనివాడంటూ ఉండడు. అందుకే ఆనాడు పురాణకాలంలో కూడా ఏనాడూ అబద్ధంచెప్పని ధర్మరాజు కూడా "అశ్వత్థామహతః" అన్న అతిచిన్న అబద్ధాన్ని బ్రహ్మాండమైన నిజంగా చెలామణీ చేశాడు. కాని అందుకు కారణంలేదా? అతనేమైనా సరదాకోసం చెప్పాడా? లేదే. అతనిపేరే ధర్మరాజు. అంటే ధర్మానికి రాజన్నమాట. అందువల్ల అతను కేవలం ధర్మంకోసం, ధర్మం గెలవడంకోసంఅబద్ధంఆడేడు. దీన్నిబట్టి ఏం తెలుస్తోందో గ్రహించావా? అదేమిటయ్యా అంటే కొన్నిసార్లు నిజంవల్ల ధర్మం గెలవదన్నమాట. మరినిజం చెప్పడం కూడా ధర్మమేకదా. మరినిజం చెపుతే ధర్మంఎందుకుఓడాలి అంటే ప్రపంచంలో ధర్మంముఖ్యమన్నమాట. నిజంచెప్పడంముఖ్యంకాదన్నమాట అదీధర్మసూక్ష్మం" అని ఆగేరు రాఘవేంద్రరావుగారు.

రాఘవేంద్రరావుగారు అలా ఆగినప్పు ఉరుము పిడుగుని సూచించినట్లు అది తరువాత ఆయన చెప్పబోయే కథని సూచిస్తుంది. ఆయన చెప్పేప్రతి ఉపోద్ఘాతానికీ చివర ఒక కథ తోకచుక్కలో వెనక తోకలాంటిది. అందువల్ల ఆయన వంకచాలా ఆసక్తిగాచూసేన్నేను

రాఘవేంద్రరావుగారు షష్టిపూర్తి చేసుకొని రెండేళ్ళు దాటిందనుకుంటాను. కాని ఆయన ఇంకా ఒంగోలుఎద్దులాగా లావుగా ఎత్తుగా చాలాదృఢంగా ఉంటారు. ఆయన్ని చూస్తే ఏమిలటరీజనరలో జ్ఞాపకం వస్తారు. ఆయన రిటైరవకముందు ఏదోగవర్నమెంటు ఉద్యోగం కాస్తమంచిదే చేసి చాలా రాళ్ళుపోగుచేసి ఆరాళ్ళతో యీ వూళ్ళో చక్కని ఇల్లుకట్టుకున్నారు ఆయన భార్యపోయిచాలా సవత్సరాలయింది. ఆయనకి ఓకూతురు మరింకో కొడుకూ కాబోలుఉన్నారు ఆకూతురు అత్తారింట్లోను ఆ కొడుకు ఇంకేదోఊళ్ళో మరింకేదో కంపెనీలో ఉన్నారు. అందువల్ల ప్రస్తుతంఅయనొక్కడూఉంటున్నాడు.

నేను రెండునెల్లక్రిందటే ఉద్యోగ ధర్మం మీద ఆఊరురావడంవల్ల మామూలుగా అందరిలాగే ఉండటానికి ఇల్లుకాదు రూముకోసం వెతగ్గా చివరకి ఆయనింట్లో దొరికింది. అందువల్ల ప్రతిరోజూ సాయంకాలంపూట ఇద్దరంవరండాలో కూర్చుని చాలాసేపుమాట్లాడుకోవడమూ, అప్పుడాయన తన జీవితంలో ముఖ్యఘట్టాలంటూ ఏవో కథలు చెప్పడం అలవాటైపోయింది. అదీ క్లుప్తంగా మాయిద్దరిమధ్యగల సంబంధం అని అనుకోవచ్చు.

ఇంతలో ఆయన మళ్ళీమొదలుపెట్టారు. "అవినేను ఉద్యోగం చేస్తున్నరోజులు. ఆఊరు అంతపెద్దదికాదు. అందువల్ల నేనున్నఇల్లు అంతపెద్దది కాకపోయినా బాగానే ఉండేది. అయితే ఆయింటికి కాంపౌండుకి బదులు తాటాకుల తడికెలే ఉండేవి చుట్టుప్రక్కల లోకాలిటీలో ఇటువంటి ఇల్లులేదు.

[తరువాయి 17వ పుట]

శుభవార్త

డాక్టర్లకు సాధ్యంగాక వదలివేయబడిన అన్ని వ్యాధులకుచికిత్స చేయబడును. లావుపాటివార సన్నగను, బలహీనులను, బలవంతులుగను చేయబడును మధుమేహం,కుష్ఠు, బొల్లి, కేన్సర్ క్షయ, సంతానము లేనివారు కూడ

శ్రీయోగిగారి

చికిత్సవలన సంపూర్ణఫలమును బడయగలరు

కావలసినవారికి కాయకల్ప చికిత్స చేయబడును. ఈచికిత్సవలన దేహములోనున్న వ్యాధులు తొలగిపోవుటయే గాక నూతన యౌవ్వనం కలుగును వివరములు కోరువారు పోష్టు ఖర్చులకు ఒక రూపాయి పంపవలెను.

అడ్రసు

శ్రీయోగాశ్రమము

పి. ఓ. పెదవాల్తేరు,

విశాఖపట్నం.

[ 8వ పుట నుండి ]

గుడిసెలే ఉండేవి. అప్పటికే నా భార్య పోయి రెండేళ్ళయ్యిందనుకుంటాను. నేను సంవత్సరంమధ్యలో ట్రాన్స్‌ఫర్ అయిరావడం వల్ల నాపిల్లలిద్దరూ ఇంకో ఊళ్ళో ఉండి చదువుకుంటూ ఉండేవారు. అందువల్ల ఆయింట్లో నేను నావంటవాడు మాత్రమే ఉండేవాళ్ళమి నేను హోటలుభోజనం తిననని నీకు తెలుసుగా" అని మళ్ళీఆగి నేను వింటున్నానో లేదో అని నా వైపు చూశారు.

ఎప్పటికీ అసలు సంగతి చెప్పకుండా ఇంకా ఉపోద్ఘాతంలోనే ఉండడం నాకొంచెం చిరాగ్గానే ఉండడం సహజమైనా నేను కాని ఆభావం చూపించినట్లయితే ఆయన ప్రస్తుతం చెపుతున్న దాన్ని వాయిదా వేసి వెంటనే యీకాలంలో యువకులకి ఓర్పుతక్కువనీ అసలు ఓర్పు ఎందుకవసరమో మరో టాపిక్ మొదలు పెడతారని నాకు బాగా తెలియడం వల్ల దాన్ని మొహంలో చూపించకుండా చాలా ఇంటరెస్టింగ్‌గా ఆయన వేపుచూశాను. దాంతో సంతృప్తి పడ్డట్లు కనపడి అసలు కథ కొనసాగించారాయన.

"ఆరోజు యిలాగే సాయంత్రం వేళ నేను మామూలుగానే వరండాలో కూర్చుని ఏదో పుస్తకం చదువుకుంటున్నాను. వంటింట్లో వంటవాడు ఆరోజుకి కూరేమిటో తేల్చుకోలేక సతమతమయి పోతున్నాడు. అటువంటి సమయంలో తీసిఉన్న గేటులోంచి చాలాతొందరగా ఒక శాల్తీ దూసు

[తరువాయి 23వ పుట]


## NOTICE

IN THE COURT OF THE ADDL. CHIEF JUDGE CITY SMALL CAUSES AT HYD.

S C. No. 864 of 1968

BETWEEN :

Akbar Khan ... Plaintiff.

And

Syed Khaja Moinuddin ... Defendant.

To

Syed Khaja Moinuddin s/o Syed Osman, aged 40 years: occupation Teacher, High School, Karimnagar District.

WHEREAS the Plaintiff has filed a suit for recovery of money against you and summons were issued to you several times, but the same could not be served on your person. The date of hearing in the above suit is posted on 21st August 1970. Therefore you are hereby directed to appear in the court on the said date and conduct the case either by personally or through a representative, in case otherwise the case will be heard and determind exparte in your absence.

By Order of the Court,

Syed Shafiuddin
Alawa, Bibi, Hyderabad-A. P.

## NOTICE

IN THE COURT OF THE DISTRICT MUNSIFF, AT NAGARKURNOOL.

O. S. No. 81 of 1969.

Chimarla Ram Reddy. — Plaintiff.

Versus

Sale Saleshwaram & others — Defendants

To

Sale Sarojamma w/o Ram Lingam, 23 years, r/o Turpu Govraram village, of Deverkonda Tq.

Whereas the plaintiff has instituted a suit against you and seven others, and summons have been sent to you severally, even though by Reged. Post, but you are evading service. Therefore take notice that the above suit is posted to 25-8-1970, and you are required to appear either in person or by pleader in the above Court, on 25-8-70, at 11-00 a. m. failing which the suit will be decided exparte against you.

By Order of the Court

C. Narayan Rao
Advocate, for the Plaintiff.

# వేలం ప్రకటన

మ॥ పార్వతీపురం డి॥ మున్సబు
కోర్టువారి వద్దను

O. S. 118 of 1969
O. E. P. 33 of 70.

పెదిరెడ్ల గుంపస్వామి వగైరా
... D. H. Rs. వాదులు
సొండి గాబ్రియేల్
... J. D. R. ప్రతివాది

శ్రీకాకుళం జిల్లా, పార్వతీపురం తా॥ రాలికోనబట్టివల్స గ్రామంలో వున్నటు వంటిన్ని, J. D. R. కి విక్రయపు హక్కు కలిగినటువంటిన్ని, క్రొత్త పట్టా నెం 20కి రు, ఎస్. నెం. 171-1 రు దర్మిలా యినాం మెట్టు య 1-00 (0-40 హె॥) విస్తీర్ణంగలది నానాజాతి వృక్షములతో కూడుకున్నది పైకోర్టులో ది 8-9-1970 దీని పగలు 11-గంటలకు బహిరంగముగా వేలం కాబడును. కావలసినవారు వేలం యిస్తియారు షరతులకు లోబడి పాడు కోవచ్చునని యిందుమూలంగా ప్రకటించడమైనది,

(Sd/) V- Koteswara Rao
Advocate

---

# వేలం ప్రకటన

మ. రా. శ్రీ. బందరు
సబ్ కోర్టులో

O. S. 28 of 69
E. P. 22 of 70

చిట్టూరి మునీశ్వరమ్మ
-- D. H. R.
Vs.
తటవర్తి సత్య వెంకటమహాలక్ష్మమ్మ — J. D. R.

వేలం ఆస్తి వివరం

కృష్ణా డిస్ట్రిక్టు బందరు సబ్ రిజిష్ట్రారువారి యిలాకా బందరు పట్నమున గిరిపేటలో యున్నటువంటిన్ని యీ నెంబరు డి. ఆర్ కు సంపూర్ణ స్వాధీన హక్కు వున్నదను నిర్ణయించుకొనటిన్ని యీ నెంబరుదావా క్రింద వయిలు ఒవు అయినటువంటిన్ని వేలం కావలసిన జె డి ఆర్ తాలూకు స్థిరాస్తి వివరం.

మ్యునిసిపల్ డోరు నెం. 11/952 ఎ యు 11/52

House and House site 5300 sq yards-4431-438 sq meeters కు హద్దులు,

Fast :— Jangala Venkateswarllu's Godown; Thalavarthi vari Upstair building; Kuralla Pullaiah's Upstair e.t.c.

South :— Thadepalli Krishnamurth,s Terrced Building.

West :— Muncipal Road.

North :— Vissamsettivari Factory's wall.

With in boundaries House and House site of 5300 sq yards 4431-488 sq meeters and Southeran side godowns.

వాది నమ్మకు రు 10,000-00 లు.

E. C. బాకీలా ఎంట్రీనిబట్టి J.D.R. వగైరాలు పెట్టుకున్న గస్తావేజు అయి యున్నది. J D.R. కు గల హక్కును తెల్పుచున్నగి. లోబడవలసిన తేదు. లోబడవలసిన యితర అన్యాక్రాంతములు ఏమిన్ని లేవు

సదరు ఆస్తి పై కోర్టువారియెదుట ది 21-9-70 తేదీ ఉదయం గం 11 ల లగాయతు బహిరంగముగా వేలం వేయబడును.

యక్కల పాండురంగారావు
D.H R. తరపు అడ్వకేటు

---

[4వ పుట నుండి]

నది. కాంగ్రెసు చీలిక తర్వాతన యినా, ఉభయ కాంగ్రెసులతో ఏ రాజకీయ పార్టీ కూడా దేశ వ్యాప్తింగా బలం సంపాదించుకునే స్థితిలో లేక పోవడం యింకా ఘోరమని చెప్పకతప్పదు.

ఇందుకు కారణం సంఘటిత శక్తి లేకపోవటం, స్వార్థము విడనాడకపోవడము ఈ రెండు జరుగనంతవరకూ. దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామిక వ్యవస్థ సుస్థిరము వగల దనికాని, రాజకీయాలలో సుసాంప్రదాయాలను నెలకొల్పడం జరుగుతుందని కాని ఆశించ లేము. ★

# స్వాతంత్ర్య సందేశం

—కాసర మాధవరెడ్డి

సాగిపొండు! సాగిపొండు!
జనులారా! ఘనులారా!
దీక్ష బూడ ముందుకు
ముమ్మోందుకు జాగుయేల
ఈ స్వాతంత్ర్య పర్వదినాన,
పరిమళించును ఆశయాలు,
సాగిపొండు! సాగిపొండు!
స్వాతంత్ర్యత్యాగశక్తి
శుభప్రదమౌ నీవేళ,
మూడు వర్ణాలపతాకను,
ముచ్చటగా చేతపట్టి,
ఆశయాల కంఠమాల
నలర, తెలుగుతల్లిమెడను,
సాగిపొండు! సాగిపొండు!